
# అమృతేశ్వరి

## 'దోరవేట'

"ఛీ!ఛీ! ముసలాడు పసిదాన్ని చెడగొట్టేస్తున్నాడు!" మనసులో అనుకోవలసిన మాటలు కోపం తాపాన్ని పెనవేసుకుని, పళ్ల బిగువును సడలించుకుని బయటకొచ్చేశాయి.

ఇవి లోపలి గదిలో మాట్లాడుకుంటున్న మా పితాశ్రీ చాగంటి శేషావతారానికిగానీ, నా ముద్దుల కూతురు చాగంటి శ్రీవాణికిగానీ వినిపించవు. మా శ్రీమతీ వినిపించుకోలేదెన్నడూ. వాళ్లు మాట్లాడే మాటలు మాత్రం నే నెంత పరధ్యానంలో ఉన్నా వినిపించక మానవు.




"అదేంటే, పాంటూ, టీ షర్టూ వేసుకుంటానన్నావ్! మళ్లీ రూటు మార్చేశావు?" శ్రీ చా॥ శే॥

"నాన్నగారు చూస్తే కోప్పడతారు, తాతయ్యా! తను లేనప్పుడే ... " ఇంకా ఏదో చెప్పబోతోంది చా॥శ్రీ॥

"ఛీరేస్తా, వెధవని! షష్ఠి పూర్తయ్యింది గదా, చేవ జచ్చిందనుకుంటున్నాడేమో! నీ వేం భయపడకే వెర్రి మొహమా!" గీతోపదేశం మా అయ్యగారిది.

భారంగా నిట్టూరుస్తూ చేసేదేమీ లేక మిగిలిన పరువు కాపాడుకునేందుకు మౌనంగా చెప్పులు వెదుక్కోసాగాను.

అసలు మన దేశంలో మనదీ అనే దేదైనా మిగిలిందా? ఏమీ మిగల్లేదు. 'గుడ్ మార్నంగ్'తో మొదలై, 'గుడ్ నైట్'తో రోజు ముగుస్తున్నది. 'ఎల్.కె.జీ.'తో మొదలై ఎలక్ట్రానిక్స్‌వైపు




దూసుకుపోతున్నది. సంస్కృతీ కత్తెరకు తెగని తెరలు, బుల్లి తెరలో విషం నింపుకుని, పిల్లల్ని మానసిక వికలాంగుల్ని చేస్తుంటే, ఇనుప కచ్చడాలున్నా, ఇంట్లో ఎన్ని నిష్ఠలున్నా ఆ ఆకర్షణా తాపంలో పడి కాలి, కరిగిపోతున్నాయి.

'హే, భగవాన్! ఇరవై ఒకటో శతాబ్దాన్ని చూడకుండానే నీ దివ్య సన్నిధికి చేరుకునేలా చెయ్!'

"ఒరే శ్రీనూ!" ఆలోచనల్లో పడి కొట్టుకుపోతున్న నా చేయి పట్టుకున్నాడు మాధవుడు. (మిత్రుడు మధుసూదనరావు ముద్దు పేరు).

"ఎక్కడికిరా?" పలకరింపూ, స్మృహాలోకి తెచ్చే పన్నీటి చిలకరింపూ మాధవుడిది.

వాడని వాడి మొహంలోని నవ్వు చూడటంతో అన్ని బాధలూ మరచిపోతాన్నేను. అందుకేగా బయలుదేరింది. అదే అన్నాను నేను "నీ దగ్గరికే!"

"ఎడ్రసు మరచిపోయావా?" నవ్వు పూలపై వ్యంగ్యం గంథం మాధవుడు.

చుట్టూ పరికించాను. కరెక్టే! వాడుండేది గాంధీనగర్‌లో. నేను రాజీవ్‌నగర్ కాలనీ దాకా వచ్చేశాను.

"రీఫిలైపోయింది. కొనుక్కుందామని బయటకొచ్చాను. నువ్వెళ్తూ ఉన్నావు. అలా ఎంత దూరం పోతావో చూద్దామనిపించి ఫాలో చేశా. నా ఓపిక నశించింది!" చెప్పాడు.

నాకు సిగ్గేసింది; అంతలోనే నవ్వొచ్చింది; మనసు తేలికైంది.

000

"నువ్వు చాలా అదృష్టవంతుడివిరా! పిల్లల్ని మంచి తెలుగు మీడియం స్కూల్లో చదివిస్తున్నావ్!" తేలికపడ్డ మనసుతో కాఫీ రుచినాస్వాదిస్తూ మనసులోని భావాలను మాటల్లోకి మారుస్తూ నేను.

షరా : వాడి నవ్వు.

"అవునూ, పెద్దాడేడీ? ఈ మధ్య కనిపించటంలేదు?"

"మనవద్ద కాలేజీలో సంస్కృతం లేదుగా! అందుకే సంస్కృతం సెకండ్ లాంగ్వేజ్‌గా తీసుకుంటానని హైదరాబాదు సరస్వతీ కళాశాలలో చేరాడు!" మామూలుగా మాధవుడు.

"ఎప్పుడొస్తాడు?" యథాలాపంగా నేను.

"నిన్నే వచ్చాడు. కూడా ఫ్రెండ్స్ వచ్చారు. లోపల కలకలం వాళ్లదే. కోటపల్లి ప్రాజెక్ట్ చూసొస్తారట. ఈ రోజాదివారం కదా!" మాధవుడి మాటలు పూర్తవుతుండగా లోపల గది వాకిలి నుండి ఓ ఆకారం బయటకొచ్చింది.

పెరిగిన గడ్డం, జుట్టూ, చిరుగుల గుడ్డకు అతుకులేసినట్టు షర్టు; కింద అలాంటిదే జీన్సూ; నా కాఫీ రుచి మారిపోయింది.

తేరుకోకముందే మరో అవతారం కనుబొమ్మలు తప్ప మొహంమీద, తలకాయ మొత్తంమీదా ఒక్క వెంట్రుకా లేదు. చమట పట్టిన ఒంటితో నిగనిగలాడే గుండ్రాయిలా... కుర్చీలోని దూదిదిండు గుచ్చుకుంటున్నట్లనిపించసాగింది.

ఆ వెంటనే ఇంకో శాల్తీ కళ్లతోపాటు మొహం మూడొంతులు ఆక్రమించుకున్న జోడు; ఒళ్లంతా చూపిస్తున్న డ్రెస్సు; నవ్వితే కనిపించే గార; చెంపపై గాయపు చార.

ఇంకా అక్కడ కూర్చుంటే ఏమైపోతానో నన్న భయంతో లేవబోతుంటే పై ముగ్గురి సంగమంలాంటి మరో వెధవ పైగా చెవి పోగు! పరిశీలించి చూశా అనుమానం లేదు. వాడు జమదగ్నే. మాధవుడి ముద్దుల కొడుకు.

ఇంకా అక్కడుండలేకపోయాను.

000

చాలా ఏళ్ల తర్వాత బస్తీ వాతావరణం నుండి బయటపడి ఓ పల్లెటూరికి వెళ్లే అవసరం ఏర్పడింది. అది నాకు అనిర్వచనీయమైన ఆనందాన్ని కలుగజేస్తున్నది. ఆ ఆనందం వాతావరణ సంబంధమైనదే కాకుండా పని సంబంధమైనది కూడా.

కేశవరావు కూతురు పెళ్లి. వాడు బస్తీలో ఉంటున్నా, సొంత గ్రామం రాంపూర్‌లో ఆ వేడుక జరపాలని తీసుకున్న నిర్ణయం ఆడంబరాల ఎండమావులతో తృప్తిపడాలనుకునేవారికి ఇబ్బందికరం గావచ్చు కానీ, చలి చెలమవంటి ప్రశాంత వాతావరణాన్ని కోరుకునేవారికి మాత్రం గొప్ప రిలీఫ్. అందుకే డ్యూటీకి రెండ్రోజులు సెలవు పెట్టి, అవకాశముంటే నాల్రోజులు (రెండువ శనివారం, ఆదివారం కలిసొస్తాయి) హాయిగా గడపొచ్చునన్న ఆశతో బస్సెక్కాను.

అందమైన ఎర్ర మట్టిరోడ్డు. రెండుపక్కలా నవ్వుతూ పలకరిస్తున్న చెట్లు. తీర్చిదిద్దినట్లున్న చిన్న చిన్న ఇళ్లు. పుష్కరాలకింద చూసినప్పటికీ, ఇప్పటికీ ఎంత మార్పు? తైల సంస్కారం లేని చింపిరి జుట్టుకు తలంటు పోసి, నూనె రాసి, పాపిట తీసి, అందమైన కొప్పుముడి వేసినట్లున్నది.

"ఏరా, వచ్చేశావా!" ఆనందంగా కౌగలించుకున్నాడు కేశవుడు. వాడి స్పర్శలో కాలం స్తంభించినట్లయింది. గుండె బరువెక్కింది; కళ్లు చిప్పిల్లాయి; నిజమే! స్నేహాన్ని ఎవ్వరెంత బాగా వర్ణించినా, అది నిత్యమూ నవ్య సంతోష భావలహరులు వెదజల్లే పువ్వు. ఆ సుగంధం అనుభవైక వేద్యం.

పరిశీలించి చూశాను, కేశవుడ్ని. అనుభవం కేశాల్లో ఫలించింది; వయస్సు కళ్లకింద నలిగిపోయింది; సంతోషం మొహంనిండా తాండవిస్తున్నది. ఉత్తమ సంస్కారానికి దర్పణంగా వాడి మేను మెరుస్తోంది.

"నువ్వనుకున్న సమయానికి రావేమోననుకుని కంగారుపడ్డాను!" మాటల్లో చలాకీదనం ఏమాత్రం తగ్గలేదు.

"ఏరా..., ఈ శీనుగాడి మాటకు తిరుగు లేదనే సంగతి నీకు తెలీదా?" ఓ గంభీరమైన ఎన్.టి.ఆర్. పోజిచ్చే వ్యర్థప్రయత్నం నాది.

"నీ మీద నమ్మకమేరా, కానీ ఈ ఆర్టీసీ వాళ్లను నమ్మిందెవడు?" ఎప్పటిలాగే చమత్కారం చేరుస్తూ వాడు.

"చాల్లెండి మీ జోకులు! అన్నయ్యను స్నానమైనా చేయనిస్తారా, లేదా?" లోపల్నుండి వచ్చి కలుగజేసుకుంది కేశవుని భార్య రాధమ్మ.

ప్రతి నమస్కారం చేశాన్నేను.

000

ఉత్సాహంగా ఊరు చేరుకున్న నా ప్రయాణం నిరుత్సాహపు తిరుగు ప్రయాణానికి తెరతీసింది. ఎంతో అపురూపంగా దాచుకోవాలనుకున్న పూలు, అక్కడి అనుభవాల ముళ్ల మధ్య నలిగిపోయాయి.

పెళ్లికి ముందురోజే 'బహిర్భూమి'కెళ్లేందుకు నిరాకరించి ఆ 'పని' పూర్తి చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు కావాలంటూ పెళ్లిగోల మొదలెట్టేశారు మగవాళ్లు. పెళ్లి కొడుకైతే ఫారిన్ సిస్టమ్ ఉంటే కానీ పని జరగదని మొండికేశాడు.


ఆ రాత్రి పోరు పెట్టి కలర్ టీ.వీ., వి.సి.పి.లు తెప్పించుకున్నారు కుర్రాడివెంబడి వచ్చిన మూక. తెల్లవారుఝామున ముహూర్తం సమయం దాకా అడ్డమైన కాసెట్లు పెట్టుకుని ఒహటే గెంతటం. అదో గొప్ప 'కళా ప్రదర్శన'గా మిగతా జనం నోళ్లు వెళ్లబెట్టి చూడటం.

ఇక పురోహితుడి అవస్థ చెప్పనవసరమే లేదు. ఒక్క మంత్రం చదవనిస్తే ఒట్టు! యజ్ఞోపవీతం నుండి కల్యాణతిలకధారణ దాకా మాంగల్యం తంతు లాక్కొచ్చేసరికి ఆయన ప్రాణాలు నాసికా రంధ్రాల్లో కొచ్చేశాయి. అనుభవజ్ఞుడూ, మాటకారీ గావటాన మంత్రం చెడ్డా ధనం దక్కించుకుని అవతలపడ్డాడు.

## బాలకృష్ణ టేస్ట్

బాలకృష్ణ ఎంత మోడర్నో, పాత సినిమాలన్నా, పాత పాటలన్నా అంత అభిమానం. ఆయన షూటింగ్ సమయంలో తీరికగా ఉన్నప్పుడల్లా 'మొగల్-ఎ-ఆజమ్' డైలాగులు టేప్‌రికార్డర్ పెట్టుకుని వింటూంటారు. ఒక పక్క వింటూనే వాటిని వల్లె వేస్తుంటే అవి ఎన్నిసార్లు విన్నారో లెక్కే లేదనిపిస్తుంది. బాలకృష్ణకు ఇష్టమైనవి ఇలా కొన్ని ఉన్నాయి. అందులో ఇంగ్లీషు సినిమా 'ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్' ఒకటి. ఆ చిత్రాన్ని ఆయన పదేపదే చూస్తుంటారు.

-ఎస్.



ఇక మా కేశవుడి అవస్థలెన్నని చెప్పాలి? అడుగడుగునా వాణ్ణే విసిగించిన ఆ అప్రాచ్యుల సిద్ధాంతాలు చూడలేక ఒక సందర్భంలో నేను చెయ్యి చేసుకునేందుకు సిద్ధపడాల్సి వచ్చింది. మావాణ్ని మరింత ఇరకాటంలో పడేస్తానేమో నన్న భయంతో నిగ్రహించుకోక తప్పలేదు.

ఈ సంస్కృతీ తులసీవనంలో పెరిగే గంజాయి మొక్కలు చివరికి తులసీదళాలను కనబడనీయకుండా చేస్తాయేమోనన్న భయం మనసంతా ఆవహించింది.

000

"ఎవరో వచ్చారు మీ కోసం!" కనీసం సంభోధనైనా లేకుండా వార్త చేరవేసింది నా కూతురు.

నా ఇంట్లో నేనే పరాయివాణ్ని. నా ముక్కుసూటి మనస్తత్వం, సంప్రదాయ ప్రేమ నన్నందరికీ ఇంత దూరం చేస్తుందనుకోలేదు. కండువా దులిపి భుజాన వేసుకుని బయటి గదిలోకొచ్చాను.

ఆంజనేయులు! అసంధర్భంగా కనిపించే మనిషి కాదు. పండితుడు, కళాకారుడు ... అన్నిటికీ మించి మంచివాడు. వయసులో చిన్నవాడే కానీ, మనసున్నవాడు; గుణంలో చిన్నతనం లేనివాడు. నన్ను చూసి లేచి నిలుచున్నాడు నమస్కరిస్తూ.

"కూర్చోండి!" రెండు చేతులూ జోడించాను.

నేను కూర్చునేదాకా కూర్చోలేదు.

కుశల ప్రశ్నలయ్యాక చెప్పాడు హైదరాబాద్‌లో రవీంద్రభారతిలో ఈ నెల 13న కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంది వెళ్దామని.

అందుబాట్లో సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలేవి జరుగుతున్నా ముందుగానే నన్ను కలిసి, వెళ్లేందుకు నన్ను ఒప్పించడం, ఇద్దరమూ కలిసి ఆ రసానందాన్ని ఆస్వాదించడం ఆనవాయితీగా మారిందీ మధ్య.

కానీ, ఈ పిలుపులో పెద్దగా విశేషమేమీ అనిపించలేదు నాకు. 'రవీంద్రభారతిలో ఎప్పుడూ ఏదో ఓ కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది కదా! ప్రత్యేకించి ఈ ప్రదర్శనకే ఎందుకు వెళ్లాలి?' అనే అనుమానం నాది. అదే అడిగాను.

అతను చెప్పిన విషయం నన్ను చకితుడ్ని చేసింది. నృత్యం చేసే అమ్మాయి అమెరికన్. కానీ, ఆంధ్రలోనే గత ఆరుమాసాలుగా తదేక దీక్షతో కూచిపూడి అభ్యాసం చేయడమే గాక చక్కని తెలుగు కూడా నేర్చుకున్నదట. మనవాళ్లకంటే అద్భుతంగా నృత్యవిన్యాసం చేస్తుందట, పాడగలదట్ట కూడా. ఇప్పటికే వైజాగ్, విజయవాడ, చెన్నైలలో తన ప్రదర్శనలతో ఆకట్టుకున్నదని, తప్పక చూడాలని చెప్పగానే మరో ఆలోచనకు తావీయకుండా సరే నన్నాను.

000

కొన్ని మధురమైన అనుభవాలు వాటి గురించి అదేపనిగా ఆలోచించుకుంటూ ఉండటం

## బడిపిల్లలు మోసే బరువు

పిల్లలచదువు ఎంతో బరువుతో కూడినపని. వారు టెక్స్ట్‌బుక్స్, నోట్‌బుక్స్ కలిపి సుమారు 21 పుస్తకాలు: 6.5 కిలోల బరువు...రోజూ స్కూలుకు తీసుకువెళ్లాలి. టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ తప్పనిసరి...వాటి బరువు 1.5 కిలోలు ఉంటుంది. అలా ఇరవై కిలోల బరువు ఉండే విద్యార్థి ఎనిమిది కిలోల బరువును ప్రతిరోజూ మోసుకువెళ్లాలి...చదువుకోడానికి. ఇది అతని బరువులో మూడవ వంతుకన్నా ఎక్కువే. అందుకే చదువుని తేలికగా తీసుకోకూడదు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఎన్నో బరువుబాధ్యతలు మోయవలసి ఉంటుంది కనక పసితనంనుంచే శిక్షణ ఇస్తున్నారేమో.

-తాజీ ప్రసాద్, చెన్నై

వల్ల అవి అసన్నమైన క్షణాలు బరువెక్కువై చప్పబడిపోతాయి. ఊహకందని మధురభావాలు అనుభవంలోకి వస్తే ఆనంద తన్మయుల్ని చేస్తాయి అనే విషయం 'రిప్కా' కాదు .. రేవతి (పేరు మార్చుకుంది) నృత్యం చూశాక అవగతమైంది.

నా నలభైయ్యేళ్ల జీవితంలో అంతటి అద్భుతమైన సాత్వికాభినయం చూళ్లేదన్న ఆలోచన నన్ను కుదిపేయడమే ఇందుకు నిదర్శనం. నృసింహావతారంలో భయానకాన్ని, కృష్ణావతారంలో శృంగారాన్ని, బుద్ధావతారంలో కరుణారసాన్ని ఒక్కటేమిటి దశావతారాలన్నీ విభిన్న రసప్రపూర్ణతతో అందించిన ఆ అమ్మాయి నటనా కౌశలం అనన్య సామాన్యమైనది. నృత్యప్రదర్శనలో ఒక్కో అంశం పూర్తయ్యాక మళ్లీ అంశం ఆరంభమయ్యేదాకా ఆగకుండా సాగుతున్న కరతాళధ్వనులే అందుకు ప్రత్యక్షసాక్ష్యం.

అంతటి కళాపిపాసిని ఒక్కసారి అభినందించి (ఆశీర్వదించి) వెళ్తేగానీ మనసుకు తృప్తి లేదు. తననూ, గురువు సత్యాన్నీ ఒక్కసారి కలుసుకుని వెళ్లాలని, నలభై నిముషాలపాటు ఆగాల్సివచ్చింది.

ఆంజనేయులూ, నేనూ మెట్లెక్కి గ్రీన్ రూమ్ చేరుకుంటుంటే ఓరగా తెరుచుకున్న డోర్‌లోనుండి రేవతి మాటలు వినిపిస్తున్నాయి, వెక్కింతలమధ్య. ఎవరో పత్రికా విలేఖరితో ఇంటర్వ్యూ అని తెలుస్తున్నది.

"మీ నాన్న..."

"... ..." వెక్కింతల మధ్య సన్నని రోదన.

"లేరా?"

"నేనెప్పుడూ చూడలేదు."

"అమ్మ....?"

"మమ్మీ ....." క్షణం నిశ్శబ్దం తర్వాత తనే అంది మళ్లీ "ఇప్పుడెవరితో ఉంటున్నదో తెలీదు!"

"... ..." విలేఖరి అవాక్కయినట్లున్నాడు.

నెమ్మదిగా తేరుకుని రేవతి చెప్పసాగింది "మీకు ఆశ్చర్యం కలిగించే ఈ విషయం మాకు సర్వసాధారణం. తల్లిదండ్రులతో కలిసుండే అదృష్టం ఇరవై శాతంమందికి ఉంటే ఎక్కువ. తండ్రితో కలిసుండేవారు నూటికి అయిదుమంది ఉండవచ్చు. తల్లితో ఉండేవారు పదిశాతం వరకూ. తల్లితండ్రీ ప్రేమకు నోచుకోని వాళ్లే ఎక్కువ. అక్కడున్న సంబంధాలు రెండే. ఒకటి డబ్బు సంబంధమైనది, రెండోది శరీర సంబంధమైనది. ఈ రెండే అక్కడి జీవితాలను శాసిస్తున్నాయి."

"సరదాగా ఇండియా చూసిరావాలని బయలుదేరిన నాకు ఇక్కడి జీవన విధానం ఎంతగానో నచ్చింది. ఈ ప్రపంచంలో మనశ్శాంతి దొరికే ప్రదేశమేదైనా ఉంటే అది ఈ దేశమేనని నా అభిప్రాయం. అందుకే ఈ దేశ పౌరసత్వంకోసం అప్లయ్ చేసుకున్నాను. త్వరలో ఆమోదం లభించాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాను."

"మిసెస్ రిప్కా...!"

"ప్లీజ్! సే, రేవతి!"

"సారీ, రేవతిగారూ ఇది బీద దేశమని, అధునాతన సౌకర్యాలూ, సుఖాలూ పొందాలనే ఆరాటంతో చాలామంది యువతీ యువకులు విదేశాలకు వెళ్తున్నారు. ఇక్కడి వాళ్లు కూడా ఆ సంస్కృతినలవరచుకుని అదే ఆనందమని ఊగిపోతున్నారు కదా!"

"అఫ్‌కోర్స్!" కించిత్ నిశ్శబ్దం తర్వాత, "సొసైటీనిబట్టి, సౌకర్యాన్నిబట్టి ట్రెన్‌కు ప్రాధాన్యత నిస్తున్నారు యువతీ యువకులు. ఈ విషయంలో తప్పుబట్టడంలో అర్థంలేదు. అలవాట్లూ .... కల్చర్ కొంతవరకూ పెడదారి పడుతున్నమాట నిజమే. కానీ, ఈ మట్టిలోని ప్రతి అణువులో జీర్ణించుకుపోయిన 'ది బెస్ట్ కల్చర్' నుండి అంత తేలికగా ఎవ్వరూ బయటపడలేరు. రెండు సెంచరీల కాలం బ్రిటీషువాళ్లు పాలన చేసినప్పుడే ఈ కల్చర్ మారలేదు. ఇప్పుడు మారుతుందనుకోవడం మీనింగ్‌లెస్! పైగా, ఈ ఆర్ట్స్‌నీ, కల్చర్‌నీ నిలబెట్టేందుకు ఎన్నో వాలంటరీ ఆర్గనైజేషన్స్ పనిచేస్తున్నాయి. చెడుకు తొందరగా ఆకర్షింపబడ్డా, మంచికి వచ్చేయగలిగే శక్తి ఇండియన్ సొసైటీలో ఉన్నది.

"మీకు లక్ష డాలర్స్ ఇస్తాను. మా అమ్మ ప్రేమను కొనిపెట్టగలరా?

"వేయిమంది మైఖేల్ జాక్సన్స్ కలిసి, మనసును కరుణారసంలో ముంచే ఒక్క స్టెప్ ప్రదర్శింపగలరా?

"వందల వాయిద్యాల సమ్మేళనం చేసినా ఒక్క హరిప్రసాద్ వేణుగానంలోని బ్యూటీనెస్‌ని ఆవిష్కరింపగలరా....?"

అలా అర్జునుని బాణాల్లా దూసుకొస్తున్న ప్రశ్నల పరంపరను విని, ఉత్త'రాకుమారుడి'లా నేను నా సంస్కృతిలోని అమృతఝరి పొంగి నన్ను తడిపేస్తుంటే చేష్టలుడిగి నిలుచుండిపోయాను. ■